

# మనుషులు...... మారాలి!

★

* రచన: శ్రీ యస్. నర్సింగరావు *

నేను ప్లాట్‌ఫారం మీదకెళ్ళేపటికి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ వచ్చి ఆగిఉంది. సికింద్రాబాదు స్టేషను పెద్ద పెళ్ళి పందిరిలా ఉంది. ఆ కోలాహలంలో నాకు జనరల్ కంపార్టుమెంటు వెదుక్కోడమే గగన కుసుమమైంది. సరే ఎలాగైతేనేం అని రిజర్వేషన్ బోగీలోకే వెళ్ళి ఖాళీఉన్న ఓ బెర్తుపై సూట్‌కేస్ తలక్రింద పెట్టుకుని నడుం వాల్చాను. కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్నాను.

లక్ష్మీపతి పెళ్ళిఅని టెలిగ్రాం వచ్చింది. శ్రీవాణి, లక్ష్మీపతి కాలేజీలో ఫ్రెండ్సు. ఇద్దరు చాలా మంచి స్నేహితులు. కాలేజీ వార్షికోత్సవంలో కులమతాల సమస్యపై ఉపన్యసించి ఎన్నో బహుమతులు అందుకున్నవారు. వారి అభ్యుదయ భావాలకు నేనూ జోహార్లర్పించేను.

కాలేజీ విషయాలే కాక ఏదైనా ఎప్పటికప్పుడు మా పతి లెటర్స్ ద్వారా తెల్పుతూనే ఉండేవాడు.

పతి హరిజన కులస్తుడు. మంచి భావాలు గల వ్యక్తి. స్వార్థమన్నది ఏమాత్రము తెలియని వ్యక్తి పతి.

శ్రీవాణి పెద్దకులంలో పుట్టిన శ్రీమంతుల గారాల పట్టి. అయినా లక్ష్మీపతి శ్రీవాణీల వివాహానికి అంగీకరించిన వీరి పెద్దలు నిజంగా ఉన్నతులు. అందుకే నాకు చాలా ఆనందంగా ఉంది.

ట్రైన్ కదిలింది. కాసేపటికే పిచ్చోడు విసిరిన రాయిలా స్పీడందుకుంది.

టికెట్ ప్లీజ్ ... నా ఆలోచనల కానకట్ట పడింది. లేచి కూర్చుని నా టికెట్ చూపించేను. అతను టికెట్ అటూ ఇటు త్రిప్పిచూసి ప్రశ్నార్థకంగా ముఖం పెట్టి నావైపు చూశాడు. సమాధానంగా జేబులో నుండి పర్సు తీశాను. గ్రహించాడేమో, రిజర్వేశన్ చార్జిరాసిచ్చాడు డబ్బుతీసిచ్చాన్నేను. టికేట్ ఇన్‌స్పెక్టర్ మరో సారి నా వైపు చూసి వెళ్ళిపోయాడు.

మళ్ళీ ఆలోచిస్తూ ఒరిగాను.

"ఏమండీ రిజర్వేషన్ దొరక లేదా!" ఆ మాటలు నన్ను లేచి కూర్చోబెట్టాయి. ఎవారా అని క్రింది సీట్లవైపు చూశాను. అతను గ్లాస్కో పంచెకట్టు, లాల్చి, ముఖంపై నామం గొప్ప వ్యక్తిలాగానే కన్పించాడు.

ప్రక్కన పట్టు చీరలో నావైపు చూస్తున్న

ఓ ప్రౌఢ, బహుశా అతని భార్యనే అయుంటుంది. కన్నార్పకుండా చూస్తుంది. కిటికీదగ్గరకూర్చున అబ్బాయి, అమ్మాయి పన్నెండు, ఎనిమిదేళ్ళ వయసు వాళ్ళలా ఉన్నారు. వారు ఈ దంపతుల పిల్లలేమో! బయటికి చూస్తున్నా వారల్లా నావైపు చూస్తున్నారు.

ఏం బాబూ రిజర్వేషన్ సంగతి నేనడిగింది, అతను మళ్ళీ అడిగాడు. అవునండీ నే స్టేషన్ కి వచ్చేటప్పటికే లైమయింది. అర్జంటుగా టికెట్ రిజర్వు చేయించ లేక పోయాను. అన్నాను. తర్వాత రైల్వే బడ్జెట్ గురించి టికెట్ల రేట్ల గురించి మాట్లాడుకున్నాము. రాజకీయాలు, పెట్టుబడిదార్ల గురించి చర్చించాము. సంఘంలో కులమత తత్వాల గూర్చి అతను చాలా చక్కగా చెప్పాడు. గొప్ప ఉన్నత భావాలు గల వ్యక్తిగా నాలో అతను ముద్రించుకు పోయాడు.

మీదేం కులం బాబు? మాటల మధ్యలో అతని ధర్మపత్ని వేసిన ప్రశ్న. "బ్రాహ్మలమండీ" నా జవాబు. ఆమెవేపు చూశాను ముఖం వెలిగిపోయింది, నా సమాధానంతోనే అతను కూడా డిటో.

ఆమె ప్లేట్లలోకి టిఫెన్ సర్ది, తలా ఒక ప్లేటు అందించింది. నే భోంచేసి వచ్చానండీ అంటే కూడా పర్లేదు తీసుకో బాబూ అంటూ నాకూ ఒకటి అందించింది.

అందరమూ తింటున్నాము.

గుడ్డివాణ్ణి బాబూ ధర్మం చెయ్యండి బాబూ - ఎవరో అంధ - బిక్షుకుడు. అందరి ముందు చేయి చాపుతూ ధర్మం చెయ్యమంటు





# Santhi Diamonds

Prop: B. K. N. Kannan & B. K. Rajaram

37, Big Sowrastra Street,

TIRUCHIRAPALLI-620 008.

★

మేము అత్యుత్తమమైన ఒరలీన్‌స్టార్ డబుల్ కటింగ్,

సాంతిస్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్నిచ్చేరీతిగా

తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత.

—KATHA

న్నాడు. ఇదిగో ఇలా పైకి చేయి చాపు అని పావలా అతని చేతిలో పెట్టాను. ఆ అంధుని తెంపో చేతిలోని కర్ర కొస్త అదును తప్పి ఆ దంపతులపై ఒరిగేడు. మళ్ళీ లేది క్షమించండి అంటూ వెళ్ళి పోయాడు.

ఆమె తనేదో నీచమైన పదార్థాన్ని ముట్టుకున్నట్టుగా అసహ్యించుకుంది. అతను ఛీ ఛీ అని విసుక్కున్నాడు. ఆవిడ వాళ్ళిద్దరి ప్లేట్లలోని పదార్థాలు నేను చూడడం లేదన్నట్లు నేర్పుగా కిటికీ లోంచి బయటకు పారవేసింది. వాళ్ళ పిల్లలు అమ్మానాన్నల వైపు అదోలా చూస్తున్నారు. ఆశ్చర్య పోవడం నావంతయింది.

తినడం ముగించి ప్లేటు ఆవిడ కందించాను. అతను ముభావంగా ఉన్నాడు. ప్రక్క వైపు నుండి గ్రుడ్డి వాడి పాట వినవస్తోంది.

అంటరాని వారెవరంటే మా వెంటరాని వారే.

హరిజను లెవరంటే మా అనుగు సోదరులే.

అని ప్రభోద చేసిన మహాత్ముని గీతిక.

ప్రతి ధ్వనించలేదా మీలో ప్రతి ధ్వనించ లేదా. ॥అంటరాని॥

పాట చాలా శ్రావ్యంగా వినిపిస్తుంది. ఆ పాట వింటూంటే నాకెందుకో సంతోషం వేసింది. రెస్పాన్సు కోసం క్రిందికి అతనివైపు చూశాను. తను లేచి లావెట్రీ వైపెళ్ళేడు. ఆవిడ ఏదో పుస్తకం ముఖానికి అడ్డు పెట్టుకుంది.

మాలలు మాత్రం మనుజులు కారా?

మీలో ఉన్నది పాలా? ॥మాలలు॥

గ్రుడ్డి వాడి పాట కొంచెం దూరం నుండి వినబడుతుంది మధ్య మధ్య ఆగుతున్నాడు. డబ్బులు అడుక్కుంటున్నాడేమో!

మనుజులందున ఎంచి చూడగ,

మంచి చెడ్డలు రెండే కులములు.

మాల అన్నదే మంచి అయితే మాలనే నగుదున్,

అని శపథం చేసిన గురజాడ సమదృష్టిని మరచారా?

సమదృష్టిని మరచారా? ॥అంటరాని॥

పాట అలా అలా వినిపించనంత దూరం పోయింది.

ప్రక్క కంపార్టుమెంటులోకి వెళ్ళి ఉంటాడా అంధభిక్షుకుడు.

నేనా పాటలో తన్మయుడనై పోయాను.

కీచు మన్న శబ్దం చేస్తూ ఆగింది ట్రైన్, బెర్తుమీద నుండి దిగి చూశాను. కాజీపేట స్టేషను. అనౌన్సర్ గొంతు స్టేషను అంతా అలుముకుంది. లైసెన్సు పోర్టర్లను తప్పుకుంటూ సూట్ కేసుతో ప్లాట్ ఫారంపై అడుగు పెట్టాను, బయట బస్సెక్కుతూ అక్షరాలు చూశాను. "అంటరాని తనం జాతికే ద్రోహం" ఎందువల్లనో ఆ స్లోగన్ మరోసారి మనసులో అనుకుని బస్సెక్కాను.

నిజంగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో మనం కొంచెం సహకరించినా ఎంతో ప్రగతి సాధించ వచ్చునేమో!

బస్సు తొందరగా నా గమ్యాన్ని చేర్చింది. కులాంతతర వివాహం వార్త మర్నాడు పేపర్లో పడింది.

★